# తంత్రం - వైద్యం

దేవరకొండ శేషగిరిరావు

ఎమెస్కో

**I.S.E.R.V.E.** హైదరాబాదు వారి అనుమతితో

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తంత్రం – వైద్యం – డామరతంత్రం | 11 |
| 2. | దత్తాత్రేయ తంత్రం – 15 పటలం | 58 |
| 3. | కాక చండీశ్వర కల్పతంత్రం | 71 |
| 4. | అనుబంధం–1 | 97 |
| 5. | అనుబంధం–2 | 98 |
| 6. | చివరిమాట | 101 |

# తంత్రం - వైద్యం

## డామరతంత్రం

**దేహరంజన విధానం (శరీర దుర్గంధం పోవడానికి)**

1. *కదంబ పత్రం లోధ్రంచ అర్జున కుసుమాని చ*
*పిష్ట్వా తల్లేపనాచ్చైవ దుర్గంధం నాశయేత్ ధ్రువం* (అ.1 , శ్లో.2)

కదంబ = కడిమి; లోధ్ర = లొద్దుగ పత్రాలను; అర్జున = మద్ది పుష్పాలను నూరి శరీరంపై రాసుకుంటే ఒంటికున్న దుర్గంధం పోతుంది.

2. *దాడింబ వల్కలం లోధ్రం పద్మపుష్ప తథా మధు*
*నింబ పత్రం చ సంపిష్య తల్లేపో గంధనాశకః* (అ.1, శ్లో.3)

దానిమ్మయొక్క పైతొక్క, లొద్దుగ, పద్మాలు, తేనె, నింబ = వేప ఆకులు– వీటిని దంచి ఒంటికి రాస్తే దుర్గంధం పోతుంది.

*3. చందనం తేజ పత్రం చ బాలాచోశీర మూలకం*
*అగరు బదరీ బీజం సమ్మర్ద్య కేశరైః సహ*
*మర్దనాదచిరేణైవ దుర్గంధం నాశయేత్ ధ్రువం* (అ.1, శ్లో.4)

గంధం, తేజపత్రం = ఆకుపత్రి, బాల (బాలపత్రమనగా తీట కసింద, బాలమనగా కురువేరు, బాలమూలమనగా పిన్న ముల్లంగి,) ఉశీరమూలం = వట్టివేరు, అగరు, బదరీ బీజం = రేగు గింజ, నాగకేసరాలు – వీటిని కలిపి దంచి ఒంటికి రాయాలి. బాలకం = కురువేరని వ. దీపిక.

4. *సప్త పర్ణ త్వచం లోధ్రం నింబ పత్రం తథాఽ భయా*
*సంపిష్య లేపనాచ్చైవ దుర్గంధం హరతే ధ్రువం* (అ.1. శ్లో.5)

సప్తపర్ణం = అత్తపత్తి చెట్టు లేక సోకుడు మునుగు చెట్టుయొక్క బెరడు, లొద్దుగ – వీటిని దంచి చూర్ణంగా చేసి ఒంటికి పూయాలి. దుర్గంధం ఉండదు. సప్తపర్ణమనగా ఏడాకుల పొన్నయని వ. దీపిక.

**ముఖ రంజన విధానం (నోటి దుర్వాసన పోవడానికి)**

5. *పిప్పలీ చూర్ణమాదాయ ఘృతమధు సమన్వితం*
*ప్రభాతే భక్షణాచ్చైవ సుగంధో జాయతే ముఖే* (అ.1, శ్లో.1)

పిప్పలి చూర్ణం, నేయి, తేనె – వీటిని కలిపి పరగడుపున సేవిస్తే ముఖం నుండి వచ్చే దుర్వాసన పోతుంది.

6. *మురామాంసి వచా కుష్ఠం నాగకేసరమేవ చ*
*సంచూర్ణ్య రమణీ యాచ ప్రాతే వా సంధ్యా యామపి*
*లిహ్యాత్ తస్యా ముఖం శీఘ్రం భవేత్ కర్పూర వాసితం*(అ.1, శ్లో.2)

మురామాంసి = ముర అనగా గంధద్రవ్య విశేషం, వస, కుష్ఠ = చెంగల్వ కోష్టు, నాగకేసరాలు – వీటిని దంచి చూర్ణం చేసి కొద్ది కొద్దిగా సేవిస్తే స్త్రీ ముఖం కర్పూర వాసన వేస్తుంది.

7. *ఆమ్రాస్థి పద్మ మూలంచ పిష్ట్వా మధుసమన్వితం*
*ముఖే ధృత్వా చిరేణైవ సుగంధో జాయతే మహాన్* (అ.1, శ్లో.3)

ఆమ్రాస్థి = మామిడి టెంక? – తామర వేళ్ళు – వీటిని కలిపి దంచి, తేనెతో కలిపి నోట్లో నమిలితే నోటికి మంచి వాసన వస్తుంది.

**ముఖవణ్ర నాశ విధానం**

8. *మర్దితం మరిచం నీత్వా గోరోచన సమన్వితం*
*లేపనాత్ ముఖజాతస్తు వ్రణంచ సంవినశ్యతి* (అ.1, శ్లో.1)

గోరోచనాన్ని మిరయపు పొడితో కలిపి నోట్లో పెట్టుకొని కొంతసేపు ఉంచాలి. ముఖవ్రణాలు పోతాయి.

9. *తిలం సమ్మర్ద్య దుగ్ధేన గౌర సర్షప సంయుతం*
*తల్లేపాత్ చిరేణైవ ముఖవ్రణం వినశ్యతి* (అ.1, శ్లో.2)

నువ్వులు, తెల్ల ఆవాలను పాలలో నూరి నోట్లో పెట్టినా పై ఫలం వస్తుంది.

**కేశ కృష్ణీకరణ విధానం (వెంట్రుకలు నల్లబడడానికి)**

10. *స్రగ్గంధ ధూపాంబర భూషణానాం*
*నశోభతే శుక్ల శిరోరుహాణాం*
*యస్యాదతో మూర్ధజ రాగసేవాం*
*కుర్యాద్యథైవ అంజన భూషణానాం* (అ.1, శ్లో.1)

దండలు వేసుకొన్నా, అలంకారాలు ధరించినా, విలువైన బట్టలు కట్టుకొన్నా తెల్ల వెంట్రుకలుంటే శోభించదు. కనుక నల్లబడడానికి కొన్ని పద్ధతుల్ని చెబుతున్నాం.

11. *త్రిఫలా లోహచూర్ణశ్చ ఇక్షు భృంగరసస్తథా*
*కృష్ణ మృత్తికయా సార్ధ భాండే మాసం నిరోధయేత్*
*తల్లేపాత్ రంజతే కేశాన్ చతుర్మాసం స్థిరోభవేత్* (అ.1, శ్లో.2)